క్లుప్తంగా

శివ, కేశవ నామాలతో గిరి ప్రదక్షిణ



శ్రీగిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు మెట్రో: శ్రావణమాసం పౌర్ణమి శుక్ర వారం స్కంధగిరి శ్రీగిరి, గిరి ప్రదక్షిణ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో అలివేలు మంగా, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని దివ్య రథంపై, మహాలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక పల్ల కిపై పుష్పాలతో చక్కగా అలంకరించారు. ముందుగా గోశాలలో గోపూజ నిర్వహించి స్వామివార్లకు అష్టోత్తర పూజ నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణకు బయ లుదేరి గోవింద నామాలు, విష్ణునామాలు, శివాష్టకం, లలితా సహస్ర నామాలతో కోర్టు సెంటర్, పెద్ద శివాలయం సెంటర్, శర్మ కాలేజ్ సెంటర్, గద్దలగుంట నగరంలోని పురవీధు లలో దేవాలయాలను సందర్శించారు. కొండ మీద శ్రీగిరి స్కంధగిరి కొండపైకి చేరుకొని స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు, భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శివాలయానికి విరాళాలు

ఒంగోలు మెట్రో: నగరంలోని రంగారాయుడు చెరువు దగ్గర పునర్నిర్మాణంలో ఉన్న భువ నేశ్వరి సహిత పశుపతేశ్వర శివాలయానికి శేషయ్య విరాళాలు అందజేశారు. గురువారం బ్రాహ్మణ సేవా సమితి శుభప్రద కమ్యూనిటీ హాల్లో సమితి కోశాధికారి పింగళి పూర్ణచంద్ర రావు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి శేషయ్య రూ.1 లక్ష వారికి అందజే శారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన దాతను శేషయ్యను సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శేషయ్య మాట్లా డుతూ ఒంగోలు పట్టణం నడిబొడ్డులో ఉన్న మహిమాన్వితమైన ఆలయానికి దాతలు ముం దుకొచ్చి వారి శక్తి కొలది విరాళాలు ఇచ్చి శివా లయం నిర్మాణానికి వారి వంతు సహకారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అగ స్త్యరాజు శివ, సమితి సహాయక కార్యదర్శి సముద్రాల భీమశంకర్ శాస్త్రి, మేనేజర్ పర మాత్ముని నాగేశ్వరరావు, అకౌంటెంట్ పిన్నం రాజు నరసింహారావు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

దొనకొండ: స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనా ర్టీకి చెందిన అర్హత ఉన్న విద్యార్థులు తమ పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నానీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



బాలాజీరావు పేటలోని కనకదుర్గమ్మ దేవస్థానంలో..



నాగులుప్పలపాడులో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు



కొత్తపట్నం రోడ్డులోని మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

వరాలిచ్చే కల్పవల్లి.. వరలక్ష్మీ!

- ఘనంగా శ్రావణమాస వరలక్ష్మీ వ్రత పూజలు
- వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న మహిళలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఒంగోలు మెట్రో: నగరంలోని మంగమూరుడొంక గాయత్రి మందిరం, బాలాజీరావు పేటలో నకదుర్గ అమ్మవారి దేవస్థానం, లాయరు పేట షిర్డి సాయి బాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న రాజరాజే శ్రీదేవికి, కేశవస్వామి పేటలోని విజయ దుర్గ అమ్మ వారికి దేవస్థానం, గద్దలగుంట మహంకాళి మహా లక్ష్మి మహాసరస్వతి ఆలయం, మంగమూరు రోడ్డు అచలానంద ఆశ్రమం, కమ్మపాలెంలోని కాళికా పర మేశ్వరి దేవస్థానం, గొడుగుపాలెంలోని పార్వతమ్మ దేవస్థానం, కొత్తపట్నం బస్టాండ్ నల్లూరి నర్సింగ్ హోమ్ దగ్గర ఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం , కేశవస్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో రాజలక్ష్మి అమ్మవారికి, సంతపేట షిర్డి సాయిబాబా మందిరంలో నాగలక్ష్మి అమ్మవారికి, సమతా నగర్ కనకదుర్గమ్మ దేవస్థానం, కేశ వస్వామి పేటలోని అతి పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో గంగా అన్నపూర్ణ అమ్మవారికి నెహ్రూ కాలనీలోని కనకదుర్గమ్మ వారికి ఆలయ అర్చకులు ఉదయం మహిళా భక్తుల చేత సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్): శ్రావ ణమాసంలో వరలక్ష్మీ దేవికి వ్రతాలు ఆచరిస్తే అష్టై శ్వర్యాలతో పాటు సౌభాగ్యం, మాంగళ్య బలం చేకూరుతుందని మహిళల విశ్వాసం. దీంతో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు వేకువజామునే తలస్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని కలశంలోకి ఆవాహన చేసి వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరిం చారు. అనంతరం అష్టోత్తర శతనామాలతో వర లక్ష్మి దేవిని పూజించి షడ్రషోపేతమైన మహా నైవేద్యం సమర్పించుకున్నారు. అనంతరం ముత్తై దువులకు వాయినాలు ఇచ్చి వారి నుంచి ఆశీర్వచ నాలు తీసుకున్నారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం లేదా రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారు. మహిళలు దీర్ఘ కాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరిం చడం తప్పనిసరి. అంతేకాదు, సిరుల తల్లి లక్ష్మీదే విని పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని హిందువుల నమ్మకం. సంతనూతలపాడు కేంద్రం లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం నాడు ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో శ్రావణ మాస వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహిం చారు. అర్చకులు దివి వెంకట రమణాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారికి శ్రావణమాస వరలక్ష్మి పూజలు నిర్వ హించారు. ఆలయ చైర్మన్, డైరెక్టర్లు ఆనాల శ్రీనివా సరావు, మనుబోతు బ్రహ్మయ్య, ఎన్. సూర్య కుమారి రామయ్య, గడ్డం శ్రీలక్ష్మి, ఏడుకొండలు మద్దిరాల శ్రీనివాసరావు, అంజమ్మలు చైర్మన్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- త్రిపురాంతక స్వామి ఆలయంలో పార్వతి అమ్మవా రికి ఆలయ అర్చకులు ఎస్ బుజ్జిబాబుశర్మ ఆధ్వర్యం లో శ్రావణ మాస వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహిం చారు. సంతనూతలపాడులోని శ్రీదేవి,భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో దాతల సహకా రంతో అర్చకులు పూజలు చేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అర్చకులు నేలభట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహిం చారు. ఉప్పుగుండూరులోని అంకమ్మ మహాలక్ష్మి దేవస్థానంలో 15 వవార్షిక వరలక్ష్మీ వ్రతాలు కమిటీ సభ్యులు మోటుమర్రి నాగేశ్వరావు, గోనుగుంట బ్రహ్మాచారి, సాతులూరి సత్యనారాయణ, గోగినేని నాగేశ్వరావు, యాదాల ప్రకాశరావు, బెల్లం ఆంజనే యులు ఆధ్వర్యంలో పుజారి గోనుగుంట నాగేశ్వ రశర్మ 500 మందితో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిం చారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసి డెంట్ కొణిజేటి వెంకట సురేష్‌బాబు, క్లబ్ అధ్య క్షుడు కొణిజేటి జలంధర్, వాసవీ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ అమర వేణు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆ ర్డినేటర్ పులకణం రాజేష్, ఆర్యవైశ్యులు, క్లబ్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో..

చీమకుర్తి రూరల్: శ్రావణ మాసం శుక్రవారం చీమ కుర్తి హరిహర క్షేత్రంలో వరలక్ష్మీ వ్రతం సందర్భం గా మహిళలతో సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు క్షేత్రంలో కొలువై ఉన్న సర్వ దేవ తలకు విశేష పూజలు నిర్వహించారు.శిద్దా వెంకటే శ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు హరివెంకట కుమారాచార్యులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

- సంతనూతలపాడులో వాసవీక్లబ్, వాసవీ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో రాత్రి శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మ వార్లకు అదేవిధంగా స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారికి శ్రావణ మాస సారే వేడుకలు నిర్వహించారు. ఈ ఆర్.ఎస్ బ్రదర్స్ హైదరాబాద్, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ పంపించిన పట్టు చీరలను సంతనూతలపాడు వాసవీ క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి తదితరులు ఈ సందర్భంగా అమ్మవా ర్లకు సమర్పించారు. క్లబ్ నేతలు వేమా కవిత, ఎస్.సుకన్యరాణి, జీ. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో పూజలు చేస్తున్న భక్తులు



సంతపేట సాయిబాబా ఆలయంలో అమ్మవారు..



అలంకరణలో మహాలక్ష్మీ అమ్మవారు..



ఓ ఇంట్లో ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీ దేవి అమ్మవారు



సంతనూతలపాడులో పూజల్లో పాల్గొన్న భక్తులు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా

విద్యుత్ స్తంభం నిలబెట్టారు!

సాక్షి ఎఫెక్ట్..

ఒంగోలు సబర్బన్: నగరంలోని నిత్యం రద్దీగా ఉండే బం డ్లమిట్ట సెంటర్‌లోని బండారుపాళెంలో రోడ్డు మధ్యలో పడే సిన విద్యుత్ స్తంభ సమస్యను విద్యుత్ అధికారులు పరి ష్కరించారు. రోడ్డు మార్జిన్‌లలో గుంత తవ్వి మధ్యలో విద్యుత్ స్తంభాన్ని పడే యటంతో వాహనదారులు, స్థానిక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. దాం తో ఈ నెల 4వ తేదీన సాక్షి దిన పత్రికలో 'సమస్య తీర్చకపోగా–కొత్త సమస్యలు'అన్న శీర్షికన కథనం ప్రచురి తమైన విషయం విదితమే. దాంతో స్పందించిన ఒంగోలు నగర విద్యుత్ శాఖ అధికారులు అదే రోజు కాంట్రాక్ట ర్‌ను పిలిపించి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టారు. ఆ రోడ్డులో కిందకు ఉన్న విద్యుత్ తీగలను పైకి లాగి స్థానికుల విద్యుత్ సమస్యను తీర్చారు. దాంతో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదా రులు, స్థానికులు ఊపిరి పీల్చు కున్నారు.



తీగలు కిందికి వేలాడకుండా చేసిన విద్యుత్ అధికారులు

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

ఒంగోలు సిటీ: విద్యార్థులు ఎప్పటికప్పుడు నైపు ణ్యాలను పెంచుకొని వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకోవాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం క్విస్ కాలేజీలో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న పూర్వవిద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా 2011–15 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి జయంత్‌బాబు మాట్లాడుతూ.. సర్వీస్ నౌ అనే కంపెనీలో ఉన్నత స్థానంలో ఉన్నానని తెలిపారు. ప్రస్తుతం అవకా శాలు ఎలా ఉన్నాయి.. ? టెక్నాలజీలో వచ్చిన మార్పులు ఏంటి ? తదితర విషయాలపై జయంత్ అవగాహన కల్పించారు. క్విస్‌లో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నార ని, ఇక్కడి ఉపాధ్యాయులు, మేనేజ్‌మెంట్ సహకా రంతోనే అది సాధ్యమైందన్నారు. అప్పటికి ఇప్ప టికి కళాశాలలో అద్భుతమైన మార్పులు వచ్చాయ ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాల్లో చాలా మార్పులు జరిగాయని, ఐడియా ల్యాబ్ లాంటివి విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థు లకు సూచించారు. కళాశాల దేశంలో ఉత్తమ కళాశా లల్లో ఒకటిగా ఉండటం ఆనందంగా ఉందని, అలాంటి కళాశాలను ఎన్నుకున్నందుకు మొదటి ఏడాది విద్యార్థులకు అభినందనలు తెలియజే శారు. అవకాశం ఇచ్చిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రికి ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం జయం త్ బాబును ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంత రావు అభినందించారు.

ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



ఆదివాసీ దినోత్సవానికి హాజరైన కాలనీ మహిళలు

కురిచేడు: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం మండ లంలోని ఆవులమంద పంచాయతీలోని ప్రతి జ్ఞాపురి కాలనీలో శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కుమారి మాట్లా డుతూ ఆదివాసీలు అంటే అడవిలో ఉన్న వనరులు ఆధారంగా జీవించేవారని, దేశంలో అనేక జాతుల వారు అడవి జంతువులను, అడవినే నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. వారికి ఇప్పటికీ సరైన జీవనా ధారాలు లేక హక్కులు కూడా పొందలేకపోతున్నా రన్నారు. ఆదివాసీలు అడవిలో జంతువులు, పక్షులు ప్రతి సంపదపై ఆధారపడి జవిస్తారని చెప్పారు. ఊరికి దూరంగా అడవుల్లో మౌలిక వస తులకు, విద్యకు దూరంగా చీకటి బతుకులు బతు కుతూ వారి హక్కులను కాపాడుకోలేకపోతున్నార న్నారు. అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమవుతుంద ని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించుకో వాలని కోరారు. దర్శి ఏరియా కో ఆర్డినేటర్ గుం టూరు నాగమణి మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు పెద్ద పండగ చేసు కునే రోజన్నారు. ఐక్యరాజ్య సమితి కేటాయించిన రోజున ఆదివాసీలు 18 కోట్ల మంది మాట్లాడే భాష 'గోరు బొల్లి'ని భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. యానాది, చెంచు, బుడబు క్కల, జంగాల కులాలను విద్యలో ముందుకు తీసు కెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అటవీ హక్కుల చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పిల్లలు పాల్గొన్నారు

108లో ప్రసవం

పుల్లలచెరువు: 108లో మండలంలోని రెంటపల్లి గ్రామానికి చెందిన మహిళ ప్రసవించింది. ఈ సం ఘటన శుక్రవారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. మండలంలోని రెంటపల్లి గ్రామానికి చెం దిన కె.సునీతకు పురిటి నొప్పులు రావడంతో స్థాని కులు 108 వాహనానికి సమాచారం అందించారు. గ్రామం నుంచి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే మార్గ మధ్యంలో పురిటి నొప్పులు అధికం కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ ఆపరేటర్ నానీ, ఎస్.కిషోర్‌లు బంధువుల సహకారంతో డెలివరీ చేశారు. ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చిం ది. సమయానికి దేవుడిలా వచ్చి ఆదుకున్న 108 సిబ్బందికి సునీత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఒంగోలు నగర విద్యుత్ శాఖ డీఈఈ కేవీ. పాండురంగారావు

ఒంగోలు సబర్బన్: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఒం గోలు నగర విద్యుత్ శాఖ డీఈఈ కేవీ.పాండు రంగారావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఏ ప్రాం తాల్లో ఏ సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడుతుందో వివరించారు. ఒంగోలు నగర విద్యుత్ సబ్ స్టేషన్ డీ–2 ఏఈఈ డీ.వెంకటే శ్వర్లు పరిధిలోని రామ్ నగర్‌లోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం రాంనగర్, సంతపేట, భాగ్యనగర్, అన్నవరప్పాడు ప్రాం తాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. అందుకోసం ఉదయం 7 గంటల నుంచి 9 గం టల సరఫరా ఉండదన్నారు.

క్లౌ పేట సబ్ స్టేషన్ పరిధిలో..

నగరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ డీ–4 ఏఈఈ సం తోష్ పరిధిలోని క్లౌ పేట 33/11 విద్యుత్ స్టేషన్ విద్యుత్ లైన్లలో మరమ్మత్తుల కారణంగా కబాడీ పాలెం, క్లౌ పేట 1వ లైన్ నుంచి 6వ లైన్ వరకు, రైల్ పేట్ 1వ లైన్ నుంచి 3వ లైన్ వరకు, ఉపాస్ హాస్పి టల్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలి పివేస్తున్నామన్నారు. అందుకుగాను ఉదయం 7 గం టల నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ముంగమూరు రోడ్డు, రాజీవ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో..

నగరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ డీ–1 ఏఈఈ ఎం .వెంకటేశ్వర్లు పరిధిలోని వీఐపీ రోడ్డు, రాజీవ్ నగర్ ఏరియాల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. అం దులో భాగంగా రాజీవ్ నగర్ ఫీడర్, విఐపీ రోడ్డు ఫీడర్‌లలోని విద్యుత్ లైన్లలో చెట్టుకొమ్మలు తొల గించనుండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తార న్నారు. ఆయా ఫీడర్ల పరిధిలోని రాజీవ్ నగర్, ఉమామహేశ్వర కాలేజ్, వీఐపీ రోడ్డు, సుజాతన గర్, వర్మ హోటల్, ముంగమూరు రోడ్డు జం క్షన్‌లోని అల్లూరయ్య స్వీట్స్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, గాయత్రి మందిరం పరిసరాలు, కళాని కేతన్ పరిసరాలు, అయ్యప్ప స్వామి గుడి ఏరియా, లాయర్ పేట సాయిబాబా గుడి వెనుక వైపు, టీఎంఆర్, మంగమూరు రోడు, ముంగ మూరు డొంక జంక్షన్ సిగ్నల్ పాయింట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామ న్నారు. ఆయా ఏరియాలలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పీర్లమాన్యం, కర్నూలు రోడ్డు పరిధిలో..

నగరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ డీ–3 ఏఈఈ ఎస్. శివ ప్రసాదు పరిధిలోని పీర్లమాన్యం, కర్నూలు రోడ్డు ఏరియాల్లో లైన్ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. అందు కుగాను పీర్లమాన్యం, కర్నూలు రోడ్డు, అరుణోదయ కాలనీ, టీచర్స్ కాలనీ, సమత నగర్, శ్రీరామ్ కాల నీ, శ్రీ కృష్ణ నగర్ తదితర ప్రాంతాలలో సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం 10 గం టల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకుగాను ప్రజలు సహకరించాలని ప్రజలను అధికారులు కోరారు.

డాక్టర్ జగన్మోహన్‌రావు సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న దుంపా చెంచిరెడ్డి, నాయకులు

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్): ప్రముఖ వైద్యుడు, రిటైర్డ్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ నత్తల జగన్‌మోహనరావు మృతి తీరని లోటని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగన్‌మో హనరావు (64) ఒంగోలులో గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం అందుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన పార్థీవ దేహానికి ఘన నివా ళులర్పించారు. డాక్టర్ జగన్‌మోహనరావు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన సతీమణి సరళాదేవి కూడా వైద్యులుగా ఉన్నారు. ఆయన మృతి దేహాన్ని పలువురు దళిత సంఘ నాయకులు ఇస్త్రల శ్రీనివాసరావు, మార్పుడి శ్రీనివాసరావు తదితరులు సందర్శించి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.